# సిరి

తెలుగు డిజిటల్ దినపత్రిక

...People Voice | www.siridaily.com

శనివారం, డిసెంబర్ 13, 2025 | సంపుటి-1 సంచిక-359 పేజీలు- 11

The Largest Readers Local Digital Daily


## కాంగ్రెస్‌కి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

- పథకాల అమలులో కాంగ్రెస్ విఫలం
- రెండేళ్లలో మహిళలకు అరవై వేల బాకీ
- మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



4



11

## నానో యూరియాతో ప్రయోజనాలు

- పర్యవరణ పరిరక్షణ.. నేల, పంటకు మేలు
- రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



# పల్లె పోరులో.. కమలం డీలా!

## స్థానిక పోరులో చేతులెత్తేసిన బీజేపీ

- ఎక్కడా కనిపించని కమలం పార్టీ ముఖ్య నేతలు
- గల్లీ గెలిచి ఢిల్లీ గెలవాలన్న నానుడిని పక్కన పెట్టిన నేతలు
- మెదక్ పార్లమెంట్ పరిధి లోని పలు గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు లేక నిరాశలో కార్యకర్తలు
- దూసుకుపోతున్న అధికార కాంగ్రెస్
- గట్టి పోటీనిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

'గల్లీ గెలిచి ఢిల్లీ గెలవాలి' అనే నానుడిని పక్కన పెట్టి బీజేపీ పార్టీ పల్లె పోరులో చేతులెత్తేసింది. దీంతో కరుడు గట్టిన కార్యకర్తలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజక వర్గాల్లో మెజారిటీ గ్రామ పంచాయతీల్లో పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలబడక పోవడం నిరాశకు గురిచేసింది. మండల కేంద్రాలతో సహా పలు మేజర్ గ్రామాల్లో బీజేపీకి అభ్యర్థులు లేకపోవడం పార్టీ నాయకత్వ లోపాన్ని స్పష్టం చేస్తోంది. జిల్లాలో ఒక ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్సీ లు ఉన్నప్పటికీ మోదీ చరిష్మాను ఉపయోగించుకుని ఎన్నికల్లో దూకుడు చూపకపోవడంపై కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర సారథి రామచంద్రరావు ప్రకటనలు చేస్తున్నా, ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రత్యక్ష కార్యాచరణ లేకపోవడం విస్మయం కలిగిస్తోంది. ఇతర జిల్లాలతో పోల్చితే అందుకు భిన్నమైన పరిస్థితి ఉమ్మడి మెదక్ జిల్లాలో నెలకొని ఉంది. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా నాయకులు స్పందించి రాబోయే ప్రాదేశిక ఎన్నికల్లోనైనా పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని బీజేపీ కార్యకర్తలు కోరుతున్నారు.

- మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)

వివరాలు 3లో



## గ్యాస్ లీకై పేలుడు

### పూరి గుడిసె దగ్ధం

- భారీగా ఆస్తి నష్టం
- కట్టు బట్టలతో రోడ్డున పడ్డ కుటుంబం

5

## మామను చంపిన అల్లుడు

- భార్యను కాపురానికి పంపడం లేదని ఘాతుకం
- కన్న కూతురుపై అసభ్య ప్రవర్తన చేస్తున్నాడని భర్తతో దూరంగా ఉంటున్న కుటుంబ సభ్యులు
- భార్యను కొడుతున్నక్రమంలో అడ్డుగా వెళ్లిన మామను కత్తితో పొడిచి చంపిన అల్లుడు

6

## నూతన సర్పంచ్‌లకు సమస్యల తోరణం

2





### గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడే సమస్యలు

- పట్టించుకునే వారే కరువయ్యారు
- బాధ్యతలు చేపట్టి సమస్యలు పరిష్కరించండి : గ్రామల ప్రజలు

స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి కావడంతో పాటు గ్రామాలలో పంచాయతీ పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ పాలనలో పాలకవర్గం లేకపోవడం మూలాన గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడనే ఉన్నాయి. అడపాదడపా కొన్ని సమస్యలు పరిష్కరించుకున్నప్పటికీ మేజర్ సమస్యలు అంటూ గ్రామాలలో కూరుకుపోయాయి. మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలవడంతో పాలకవర్గాలు గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ ప్రజలు ముందుగానే చిట్టాను సిద్ధం చేసుకున్నారు. ఈ నూతన పాలకవర్గం గ్రామాలపై దృష్టి సారించి గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తారని గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

(గుమ్మడిదల, సిరి న్యూస్)

# 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాం



- పరిశ్రమలకు భూములు కోల్పోయిన రైతులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసాం
- టిఆర్ఎస్ బలపరిచిన పుష్పల తను సర్పంచ్ గా గెలిపించాలి
- కాళ్ల కల్ లో వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రచారం

**మనోహరాబాద్, డిసెంబర్ 12. సిరి న్యూస్:** 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యను అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు సహాయ సహకారాలతో పరిశ్రమలకు భూములు కోల్పోయిన రైతులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసిన ఘనత టిఆర్ఎస్ కే దక్కిందని గజ్వేల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తుమ్మల పుష్పలత వెంకటేశ్వర రావు యాదవ్ కు మద్దతుగా కాళ్లకల్లో శుక్రవారం నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. రైతులకు ఇండ్ల స్థలాలు ఇచ్చిన ప్రాంతంలో విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీ నిర్మాణం, నీటి వసతి తో పాటు ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడానికి సిద్ధమయ్యామన్నారు. కానీ అంతలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడంతో రెండేళ్లు గడుస్తున్నా అక్కడ ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో ఇచ్చిన ప్లాట్లు వెక్కిరిస్తున్నాయని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి టిఆర్ఎస్ బలపరిచిన తుమ్మల పుష్పలతను సర్పంచ్ గా గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో కాళ్లకల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో జరిగిన అభివృద్ధి తప్ప గడచిన రెండేళ్లలో ఎలాంటి అభివృద్ధి లేదని ఆయన గుర్తు చేశారు.



# నూతన సర్పంచ్‌లకు సమస్యల తోరణం







## గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడే సమస్యలు

- పట్టించుకునే వారే కరువయ్యారు
- బాధ్యతలు చేపట్టి సమస్యలు పరిష్కరించండి : గ్రామల ప్రజలు

**(గుమ్మడిదల, సిరి న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి కావడంతో పాటు గ్రామాలలో పంచాయతీ పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ పాలనలో పాలకవర్గం లేకపోవడం మూలాన గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడనే ఉన్నాయి. అడపాదడపా కొన్ని సమస్యలు పరిష్కరించుకున్నప్పటికీ మేజర్ సమస్యలు అంటూ గ్రామాలలో కూరుకుపోయాయి. మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలవడంతో పాలకవర్గాలు గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ ప్రజలు ముందుగానే చిట్టాను సిద్ధం చేసుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడం మూలాన సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియక సతమతమైన ప్రజలకు అవకాశాలు లభించాయి. ప్రధానంగా గ్రామంలో మురికి కాలువలు, మంచినీటి సమస్య, వీధిలైట్లు, అంతర్గత రోడ్లు ఈ సమస్యల వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గ్రామపంచాయతీ నుండి ఎలాంటి నిధులు వెచ్చించి చేపట్టకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండిపోయాయి. ఈ నూతన పాలకవర్గం గ్రామాలపై దృష్టి సారించి గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తారని గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

### నిర్మాణ దశలో మంబాపూర్ గ్రామపంచాయతీ

మంబాపూర్ పాలకవర్గానికి ప్రస్తుతం గ్రామపంచాయతీ భవనం లేదు. గతంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని కూల్చివేసి ఆ స్థలంలో నూతన పంచాయతీ భవనం నిర్మాణం చేపట్టి స్లాబ్ దశలోనే వదిలివేశారు ఈ భవన నిర్మాణానికి సంబంధించి నిధులు మంజూరు కావడం లేదు అంటూ భవనం పనులు ఆగిపోయాయి. ప్రస్తుతం ఈ నూతన పాలకవర్గం పరిపాలన సాగించాలంటే ప్రస్తుతం బీసీ కమ్యూనిటీ భవనంలో కొనసాగుతుంది. ఈ నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన వెంటనే నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయండి

ప్రతి గ్రామ పంచాయతీలోని ప్రధాన కూడలి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గతంలో లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పర్యవేక్షణ లోపం కారణంగా డబ్బులు అంతా వృధా కావడంతో పాటు సీసీ కెమెరాలు పనిచేయకుండా పోయాయి. ఈ నూతన పాలకవర్గాలు దృష్టిచారించి వాటిని వినియోగంలోకి తీసుకువచ్చి పదిమందికి ఉపయోగపడే విధంగా కెమెరాలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### కానుకుంట రోడ్డు పై దృష్టి సారించండి

కానుకుంట రోడ్డు పరిస్థితి భయంకరంగా మారడంతో ప్రయాణం సాగించే ప్రజలకు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు మార్గం గుండా పోయే గ్రామపంచాయతీలు అనంతారం, కానుకుంట, రామ్ రెడ్డి బావి , వీరారెడ్డిపల్లి, నాగిరెడ్డిగూడెం గ్రామపంచా యతీ ప్రజలు ఈ కానుకుంట రోడ్డు మార్గం గుండెనే పోవాల్సిన పరిస్థితి ఉంటుంది. మీ గ్రామాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నూతనంగా ఏర్పడిన పాలకవర్గం ప్రధాన దృష్టి సారించి రోడ్డు పనులు పూర్తి చేసే విధంగా కృషి చేయాలని మీ గ్రామాల ప్రజలు కోరుతున్నారు నిత్యం ఈ రోడ్డు మార్గాన పోవడం మూలాన తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కానుకుంట రోడ్డు పనులను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.





### నల్లవల్లి డంపింగ్ యార్డ్ సమస్య

నల్లవల్లి గ్రామంలో ప్రధానంగా డంపింగ్ యార్డ్ సమస్య కొనసాగుతుంది. గ్రామ సమీపాన ఏర్పాటు చేస్తున్న ఈ డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కానీ ప్రస్తుతం డంపింగ్ యార్డ్ పనులను కాస్త నిలిపి వేసినారు. ఈ పనులను ఎప్పుడు ప్రారంభిస్తారు ఎవరికి తెలియని పరిస్థితి. ఈ డంపింగ్ యార్డ్ ను గ్రామ సమీపం నుండి పూర్తిస్థాయిలో ఎత్తివేయడానికి నూతన పాలకవర్గం కృషి చేయాలని గ్రామస్తులు నూతన పాలకవర్గాన్ని కోరుతున్నారు.




# పల్లె పోరులో.. కమలం డీలా!

## స్థానిక పోరులో చేతులెత్తేసిన బీజేపీ

- ఎక్కడా కనిపించని కమలం పార్టీ ముఖ్య నేతలు
- గల్లీ గెలిచి ఢిల్లీ గెలవాలన్న నానుడిని పక్కనపెట్టిన నేతలు
- మెదక్ పార్లమెంట్ పరిధిలోని పలు గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు లేక నిరాశలో కార్యకర్తలు
- దూసుకుపోతున్న అధికార కాంగ్రెస్
- గట్టి పోటీనిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

**'గల్లీ గెలిచి ఢిల్లీ గెలవాలి' అనే నానుడిని పక్కన పెట్టి బీజేపీ పార్టీ పల్లె పోరులో చేతులెత్తేసింది. దీంతో కరుడు గట్టిన కార్యకర్తలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో మెజారిటీ గ్రామ పంచాయతీల్లో పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలబడక పోవడం నిరాశకు గురిచేసింది. మండల కేంద్రాలతో సహా పలు మేజర్ గ్రామాల్లో బీజేపీకి అభ్యర్థులు లేకపోవడం పార్టీ నాయకత్వ లోపాన్ని స్పష్టం చేస్తోంది. జిల్లాలో ఒక ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్సీ లు ఉన్నప్పటికీ మోదీ చరిష్మాను ఉపయోగించుకుని ఎన్నికల్లో దూకుడు చూపకపోవడంపై కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర సారథి రామచంద్ర రావు ప్రకటనలు చేస్తున్నా, ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రత్యక్ష కార్యాచరణ లేకపోవడం విస్మయం కలిగిస్తోంది. ఇతర జిల్లాలతో పోల్చితే అందుకు భిన్నమైన పరిస్థితి ఉమ్మడి మెదక్ జిల్లాలో నెలకొని ఉంది. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పోరాడుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా నాయకులు స్పందించి రాబోయే ప్రాదేశిక ఎన్నికల్లోనైనా పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని బీజేపీ కార్యకర్తలు కోరుతున్నారు.**

### రెండో విడతలోనైనా సత్తా చాటుతారా ?

మెదక్ ఎంపి రఘునందన్ రావు సీరియస్ గా తీసుకోని బీజేపీ బలపర్చిన అభ్యర్థుల పక్షాన ప్రచారం చేసి ఉంటే గెలిచే వాళ్ళమని మెదటి విడుత జరిగిన ఎన్నికల్లో పోటీచేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయినా అభ్యర్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ పరిధిలోని హత్నూర మండలంలోని పలు పంచాయితీల్లో బీజేపీ అభ్యర్థులు స్వల్ప ఓట్లతో ఓటమి పాలయ్యారు. ఎంపి పరిధిలో గెలిచే ఇలాంటి పంచాయితీలు ఎన్నో ఉన్నాయి. రెండో విడుత ప్రచారం ముగిసినప్పటికీ మూడో విడుతలో జరిగే ఎన్నికలకు సమయం ఉన్నందున పార్టీ బలపరిచిన అభ్యర్థుల పక్షాన ప్రచారం చేయాలని బీజేపీ అభ్యర్థులు కోరుతున్నారు.

**మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్) :**
బీజేపీ పల్లె పోరులో మాత్రం చేతులెత్తేసింది. రాష్ట్రంలో అధికారం కైవసం చేసుకునేందుకు బీజేపీ '20-20 మ్యాచ్' మాదిరి కార్యక్రమాలు నిర్వహించాలని ఆ పార్టీ సీరియస్ గా ప్లాన్ చేస్తున్నప్పటికీ గ్రామ పోరులో మాత్రం బీజేపీ పెవిలియన్ కు పరిమితమైందని కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని పలు మండలాల్లో మేజర్ గ్రామ పంచాయతీలలో తమ పార్టీ బలపరచిన అభ్యర్థులను సర్పంచులుగా నిలబెట్టకపోవడం, నిలబడిన చోట ఆ పార్టీ నేతలు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ బలపరచిన అభ్యర్థులను వెళ్లపై లెక్కపెట్టుకోవచ్చు. బరిలో నిలిచినా అభ్యర్థుల పక్షాన ప్రచారం నిర్వహించేందుకు ఎంపి, ఎమ్మెల్సీలు ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో ప్రచారం చేయలేదని బరిలో నిల్చున్న అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎంపి రఘునందన్ రావు సీరియస్ గా తీసుకోని ప్రచారం నిర్వహిస్తే బీజేపీ బలపరిచిన అభ్యర్థులు అక్కడక్కడా గెలుస్తారని పలువురు బీజేపీ సీనియర్ నేతలు అభిప్రాయ పడుతున్నారు. పలు గ్రామాల్లో ఒక్క నాయకుడు కూడా పోటీలో లేకపోవడంతో బీజేపీ శ్రేణులు నిరుత్సాహం చెందారు.

### కొట్టొచ్చిన నాయకత్వ లోపం...

మెదక్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సానుభూతి పరులు, కార్యకర్తలు, హిందుత్వవాదులు, ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. పల్లెల్లో పార్టీ బలపడేందుకు ఎంతగానో ఉపయోగపడే వార్డు మెంబర్, సర్పంచ్ ఎన్నికలను బీజేపీ అంతగా ప్రాధాన్యత ఇస్తున్నట్లు లేదని, కేంద్రంలో అధికారంలో ఉండి, జిల్లాలో ఒక ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్సీలు ఉన్నప్పటికీ మోదీ చరిష్మాను ఉపయోగించుకొని బరిలో దిగకపోవడం ఏంటని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.

రాష్ట్రంలో ఒక వైపు బీజేపీ రాష్ట్ర సారధి రామచంద్రరావు సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటుతామని ప్రకటనలు చేస్తున్నప్పటికీ జిల్లాలో మాత్రం అలాంటి అడుగులు లేవని, ప్రకటనలే తప్పా ప్రత్యక్ష కార్యాచరణ లేకపోవడంతో శ్రేణులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇతర జిల్లాలోని పలు పార్లమెంట్ నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను పోరులో దింపి, అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలను ఢీ కొడుతూ తమ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం కష్టపడితే, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మాత్రం అందుకు భిన్నంగా ఉంది. మెజారిటీ స్థానాల్లో పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు లేకపోవడం, పోటీ చేస్తున్న స్థానాల్లో అభ్యర్థుల మద్దతు కోసం ప్రచారం చేయకపోవడం, కార్యకర్తలను విస్మయం కలిగిస్తుంది.



### కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే పోటీ...

మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో తమ సత్తా చాటేలా కలిసికట్టుగా పనిచేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో జరిగిన మొదటి విడుత ఎన్నికల్లో మెజార్టీగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే గెలుపొందారు. అధికార పార్టీకి బిఆర్ఎస్ సైతం పోటీనిస్తున్నప్పటికీ ఫలితాలు మాత్రం నిరాశకు గురి చేస్తున్నాయి.మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఒక్కరే ఉన్నారు. మిగితా నియోజకవర్గాల్లో మాత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. మెదక్ నియోజకవర్గంలో పలు మండలాల్లో సర్పంచ్ అభ్యర్థుల గెలుపునకు ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కృషి చేస్తున్నారు. అన్ని మండలాల నాయకులకు మార్గదర్శనం చేస్తూ గ్రామాల్లో విజయకేతనం ఎగురవేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకొని ముందుకు సాగుతున్నారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలు పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపుకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే పోటీ నెలకొంది. ఇప్పటికైనా మెదక్ ఎంపి రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమరయ్యలతో పాటు ఉమ్మడి జిల్లాలోని జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు స్పందించి 2వ, 3వ విడత సర్పంచ్ ఎన్నికలతో పాటు రాబోయే ప్రాదేశిక ఎన్నికల్లో అభ్యర్థులు గెలిచేలా చర్యలు తీసుకోవాలని నేతలు కోరుతున్నారు.



## కాంగ్రెస్‌కి ఓట్లు అడిగే

# నైతిక హక్కు లేదు

**నిజాంపేట, డిసెంబరు 12 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని అధికారం చేపట్టి రెండేళ్లు గడిచిన ఏ ఒక్క పథకాన్ని సక్రమంగా అమలు లేదని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం రోజున టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పాగాల రజిత నగేష్ మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించి ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి మోసాలను ఎండగట్టాలంటే టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

- **పథకాల అమలులో కాంగ్రెస్ విఫలం**
- **ఆరు గ్యారంటీల అమలులో.. తీవ్ర జాప్యం**
- **రెండేళ్ల వ్యవధిలో మహిళలకు అరవై వేల బాకీ**
- **ఇచ్చిన హామీలు నెరవేర్చాలి మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి**

ఇచ్చిన హామీల్లో కొత్త పెన్షన్లు, మహిళలకు పట్టుచీరలు, ఆడపిల్లలకు స్కూటీ ఇస్తామని ఇవ్వలేదన్నారు. అలాగే మహాలక్ష్మి పథకంలో భాగంగా 2500 రూపాయలు ఇస్తామని చెప్పి రెండేళ్లు గడిచిన ఇప్పటికి ఇవ్వలేధని, 24 నెలల కాలంలో 60 వేల చొప్పున ప్రతి ఒక్క మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉందని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భీఆర్ఎస్ పార్టీకి బలం చేకూర్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పద్నాలుగు సంవత్సరాలు పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల వ్యవధిలో 24 గంటల కరెంటు, రైతు పెట్టుబడి సహాయం, ధాన్యం కొనుగోలు, రైతులకు పెట్టుబడి సహాయం, రైతు బీమా, విత్తనాలు, రైతుకు సరిపడే యూరియా అందడం లేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి ఓట్లు అడగాలని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, వైస్ చైర్మన్ సులోచన వెంకటస్వామి, నాయకుడు భాస్కరరావు, బాల్ రెడ్డి వెంకట్ గౌడ్, బాల్ రెడ్డి విజయ్ తదితర గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.









# గ్యాస్ లీకై పేలుడు పూరి గుడిసె దగ్ధం

**భారీగా ఆస్తి నష్టం ... కట్టు బట్టలతో రోడ్డున పడ్డ కుటుంబం**

**నార్సింగి, డిసెంబర్ 12 (సిరి న్యూస్) :** గ్యాస్ సిలిండర్ లీకై నివాస పూరి గుడిసె దగ్ధం అయిన సంఘటన మండల కేంద్రంలోని బోడాయి కుంట లో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మానేపల్లి జ్యోతి శుక్రవారం ఉదయం సుమారు 6 గం తన గుడిసె లో వంట చేస్తూ ఉండగా గ్యాస్ లీకై గుడిసె కు మంటలు అంటుకున్నాయి. పూరి గుడిసె కావడం తో మంటలు తొందరగా వ్యాపించాయి. వెంటనే తేరుకున్న జ్యోతి భర్త మానేపల్లి రవి, కొడుకు శివ, అత్తమ్మ ముత్యాలమ్మ ను అప్రమత్తం చేసి గుడిసె నుంచి బయటకు పరుగులు తీశారు. విషయాన్ని గమనించిన చుట్టు పక్కల వారు మంటలను ఆర్పడానికి ప్రయాణిస్తూ, అగ్నిమాపక శాఖ రామాయంపేట వారికి సమాచారం అందించారు. గుడిసె కు ఒకటే చిన్న ద్వారం ఉండడం తో కాలిపోతున్న సామాన్లు బయటకు తీయడం కుదరక వెనుక వైపు గోడను పగలగొట్టి అల్మారా, ఇతర సామానులను ను బయటకు తీశారు. సకాలంలో అందరూ బయట పడడంతో అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగలేదు. కానీ, అప్పటికే ఇంటి నిర్మాణం కోసం అప్పుగా తెచ్చుకున్న 2.60 లక్షలు, అర తులం బంగారం, నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇంటి కాగితాలు ఇతర దస్తావేజులు, శివ సర్టిఫికెట్లు అగ్నికి ఆహుతి కాగా ఒకటిన్నర తులం బంగారం, 30 తులాల వెండి ఆభరణాలు కాలి పోయాయి. బోడాయి కుంట వీధులు ఇరుకుగా ఉండడం తో ఫైర్ ఇంజిన్ సంఘటనా స్థలానికి చేరుకోవడం సాధ్య పడలేదు. పక్కనే ఉన్న బోరు సహాయం తో అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. మరో పక్క రైస్ మిల్లుల నుంచి ఎస్సీ వాడ వైపు పోయే దారిగుండా బోడాయి కుంటకు దారి ఉన్నా అది మట్టి రోడ్డు కావడం, ఎల్లప్పుడూ నీరు నిలిచి ఉండడం తో గుంతల మయంగా ఉండి కనీసం ద్విచక్ర వాహనం పై ప్రయాణం కూడా సాధ్యపడక పోవడం గమనార్హం. గతం లో వార్తా పత్రికలలో సదరు రోడ్డు గురించి వార్త ప్రచురితం కాగా స్పందించిన నార్సింగి ఈఓ నాగభూషణం మట్టి వేయించారు. దాంతో కొద్ది రోజులు రాక పోకలకు కాస్త అనుకూలించింది. కానీ రోడ్డు కథా మళ్ళీ మొదటికే వచ్చింది. రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలంటే తప్పని సరిగా రోడ్డు నిర్మాణం చేపట్టాల్సిందే. ఏదైనా అత్యవసరమైతే కనీసం అంబులెన్స్ రావడానికి కూడా వీలు లేకపోవడం తో అక్కడి ప్రజలు చింతిస్తున్నారు. ఇదిలా ఉండగా బాధితులు కట్టు బట్టలతో మిగిలి పోయి రోదిస్తున్న తీరు చూపరులను కలిచి వేసింది. వారి బాధను గమనించిన కొందరు నాయకులు తమ వంతు సహాయంగా అప్పటికప్పుడు మొత్తం మీద దాదాపు అరవై వేల ఆర్థిక



సహాయం తో పాటు బియ్యం అందజేశారు. నిరుపేద కుటుంబం గృహ నిర్మాణం అప్పు చేసి తెచ్చుకున్న డబ్బులు కాలి పోవడం, కట్టు బట్టలతో మిగిలిపోవడం తో కూలీ నాలీ చేసుకునే తాము అప్పు ఎలా తీర్చాలో, ఎలా బతకాలో అన్న అయోమయ స్థితిలో మిగిలిపోయారు. బాధితులకు దాతలు, ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మానేపల్లి రవి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# అప్పాజీపల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గజినీ వెంకట్ గౌడ్ ప్రచారంలో ముందంజ










- **మంచి చెడు విషయాలను అందరికీ సహాయం చేస్తున్న**

**కొల్చారం డిసెంబర్ 12 ( సిరి న్యూస్) :** కొల్చారం మండల పరిధిలో అప్పాజీపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటీవల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి ప్రచారంలో దూసుకుపోతున్నారు అప్పాజీపల్లి పొద్దుశెట్టిపల్లి తదితర గ్రామాలలో ఎవరైనా మరణిస్తే వారి అంతక్రియల కోసం 5000 రూపాయలు చొప్పున అప్పుడు ఎప్పుడు వెళ్తున్నారు దాంతోపాటు ఆ గ్రామంలో వివిధ ఆలయాలకు పెద్ద ఎత్తున విరాళాలు ఇవ్వడం జరిగింది ప్రతి పేద కుటుంబాలకు నేనున్న మీకంటూ అందరికీ మంచి చేసే గజిని వెంకట్ గౌడ్ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను విజ్ఞప్తి చేస్తూ ముందుకు పోతున్నారు తాను గెలిస్తే ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంటికి 5000 రూపాయల బహుమతి ఇస్తానని సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నారు కర్ణాటక రాష్ట్రం గనుగాపూర్ ఆలయం వద్ద కూడా పెద్ద ఎత్తున అన్నదాన వితరణ కార్యక్రమాలు చేపట్టారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గజిని వెంకట్ గౌడ్ గెలిపించాలని ఈక్కడి ప్రజలు కూడా కోరుకుంటున్నారు. ఆపద సేవ సమయంలో అండగా ఉంటా అందరికీ సహాయ సహకారాలు అందిస్తా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నారు దీంతోపాటు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తా అని అన్నారు

# గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచారం

- దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి





**చేగుంట డిసెంబర్ 12,సిరి న్యూస్)** :చేగుంట గ్రామ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి దుంపల రమ్య డిష్ రాజ్ కి మద్దతుగా దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి శుక్రవారం పట్టణం లో నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, మహిళా శక్తికరణం, యువత అవకాశాలు వంటి పలు అంశాలపై చర్చించిన ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమ్య డిష్ రాజ్ విజయం చేగుంట గ్రామంలో అభివృద్ధికి దారితీస్తుంది అని పేర్కొన్నారు. అలాగే సర్పంచ్ పదవి ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వానికి ప్రతీక అని,రమ్య డిష్ రాజ్ ప్రజలకు చేరువయ్యే నాయకురాలని చెప్పారు. చేగుంట గ్రామ ప్రజలను ఉద్దేశించి బీఆర్ఎస్ అభ్యర్థి దుంపల రమ్య డిష్ రాజ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, మైనారిటీ నాయకులు అలీ, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.



# మామను చంపిన అల్లుడు

- భార్యను కాపురానికి పంపడం లేదని ఘాతుకం
- కన్న కూతురుపై అసభ్య ప్రవర్తన చేస్తున్నాడని భర్తతో దూరంగా ఉంటున్న కుటుంబ సభ్యులు
- భార్యను కొడుతున్నక్రమంలో అడ్డుగా వెళ్లిన మామను కత్తితో పొడిచి చంపిన అల్లుడు



**అమీన్ పూర్, డిసెంబర్ 12 (సిరి న్యూస్)** : అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరంగూడ మంజీరా కాలనీలో దారుణం చోటుచేసుకుంది, కన్నె కూతురుపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని భర్తతో గొడవపడి పిల్లలతో పుట్టింటి వారింటి దగ్గర ఉంటున్న లక్ష్మిని తన కాపురానికి రావాలని దాడి చేస్తుండగా అడ్డుగా వచ్చిన మామను విచక్షణ రహితంగా రోకలి బండతో కొట్టి కత్తితో పొడిచి చంపిన దారుణ ఘటన బీరంగూడ లో చోటు చేసుకుంది, ఇనిస్పెక్టర్ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం బీరంగూడ మంజీరా కాలనీలో నివాసం ఉంటున్న చిత్తారి చంద్రయ్య(58) కూతురు లక్ష్మి కి చెత్త బండి వాహనం నడుపుతూ జీవనం సాగిస్తున్న కడారి రామకృష్ణతో కొన్ని ఏళ్ల క్రితం వివాహం జరిగింది, వారి సంసార జీవితంలో నలుగురు పిల్లలు, వారిలో ముగ్గురు ఆడపిల్లలు, ఒకరు అబ్బాయి, కడారి రామకృష్ణ రోజు తాగు వచ్చి అందరిని కొడుతూ మాటలు రాని పెద్ద కూతురుపై అసభ్యంగ ప్రవర్తిస్తున్నాడని భర్తతో గొడవపడి పిల్లలతో సహా పుట్టింట్లో ఉంటుంది లక్ష్మి, ఈ నేపథ్యంలో తరచు మద్యం సేవించి అత్తవారింటికి వచ్చి తన భార్యను కాపురానికి పంపాలని పలుమార్లు మామ కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ రామకృష్ణ గొడవపడుతు ఉండేవాడు, ఈ క్రమంలోనే గురువారం రాత్రి పుల్లుగ మద్యం తాగి వచ్చి తన భార్య లక్ష్మి ని కాపురానికి పంపించాలని లక్ష్మిని కొడుతూ ఉన్న క్రమంలో మామ చంద్రయ్య అడ్డువచ్చి అల్లుడిని ఇంటినుండి బయటకి గెంటేశాడు, నన్ను ఇంటి నుండి గెంటేస్తావా అని కోపం పెంచుకున్న రామకృష్ణ ఇంటికి వెళ్లి కూరగాయలను కోసే కత్తిని తీసుకు వచ్చి మామను విచక్షణ రహితంగ ఏడుసార్లు కత్తితో పొడిచి రోకలీ బండతో కొట్టి, ఎవరైనా అడ్డు వస్తే వారిని కూడా చంపేస్తానని బెదిరించి పారిపోయాడు, తీవ్ర రక్తస్రావం లో ఉన్న చంద్రయ్యను సమీప ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగ, అక్కడ చికిత్స పొందుతూ చంద్రయ్య మరణించాడు, చంద్రయ్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అమీన్ పూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం చంద్రయ్య మృతదేహాన్ని పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

- మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట డిసెంబర్ 12 (సిరి న్యూస్)** :చేగుంట మండలంలోని బోనాల కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తోట రమేష్ కి మద్దతుగా మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ అభ్యర్థులతోనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని తోట రమేష్ ప్రజల కోసం ఎల్లప్పుడూ పనిచేసే నిజమైన నాయకుడు అని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలకోసం కానీ, స్వార్థ ప్రయోజనాలకోసం కానీ, పనిచేసే మనస్తత్వం లేదని, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కష్టపడే నాయకుడు అని ఆయన అన్నారు.గ్రామాభివృద్ధి, ప్రజా సేవ, పారదర్శకతకు కట్టుబడి పనిచేసే తోట రమేష్ ఉంగరం గుర్తు గ్రామ సర్పంచ్ గా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావు, మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,జనరల్ సెక్రెటరీ ముజామిల్, గ్రామ అధ్యక్షులు రమేష్, పర్శరాం,పరమేష్, మహిపాల్, శ్రీకాంత్ రెడ్డి, బూరుగు శ్రీను,నర్సుములు, ప్రభాకర్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌కు మాజీ వైస్ చైర్మన్ సన్మానం



**సదాశివపేట డిసెంబర్ 12 (సిరి న్యూస్)** : కంది మండలంలోని సిజ్ఞాపూర్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన వడ్డేపల్లి కృష్ణ గౌడ్ ను సదాశివపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంకతల శ్రీనివాస్ గౌడ్ శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా సర్పంచుగా బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన కృష్ణ గౌడ్ నిరంతరం ప్రజల కోసమై సేవ చేసే వ్యక్తి అని, ప్రజలు సర్పంచ్ గా గెలిపించడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపయ్య గౌడ్, కృష్ణ గౌడ్, అవుసలి నర్సింగ్ రావు, నవాజ్ రెడ్డి, దశరథ్ రెడ్డి, రాజమౌళి గౌడ్, ఇసుబ్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటమి రేపటి విజయానికి నాంది

- ఓడిన అభ్యర్థులు అధైర్యపడకండి
- ఎల్లప్పుడు అండగా ఉంటా
- ఓడిన అభ్యర్థులను పరామర్శ
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల, డిసెంబర్ 12 (సిరి న్యూస్) :**( ఓటమి రేపటి విజయానికి నాంది పలుకుతుందని ఓడిన అభ్యర్థులు అధైర్యపడకండ ఉండాలని వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిన మంబాపూర్, కానుకుంట, నల్లవల్లి, రాంరెడ్డిబావి గ్రామాల అభ్యర్థులను శుక్రవారం ఆయన కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అభ్యర్థుల నుంచి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత రాజకీయాలలో గెలుపు ఓటమి అనేది సహజమే అన్నారు. ఓటమి చెందామని బాధపడకుండా ఉండాలని రేపటి విజయానికి నాంది పలుకుతుందన్నారు. పార్టీ అభ్యర్థులు, నాయకులు ధైర్యంగా ముందుకు సాగుతూ పార్టీని మరింత అభివృద్ధిలోకి తీసుకుపోదాం అన్నారు. నిత్యం ప్రజలలో ఉంటూ విశ్వాసం కోల్పోకుండా పార్టీ బలం పెంచాలని అన్నారు. ప్రతిపక్ష పాత్రలో అధికార నాయకులను ప్రశ్నిస్తూ ప్రజాక్షేత్రంలో పోరాటానికి సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, నాయకోటి రాజేష్, మాజీ జెడ్పిటిసీ కుమార్ గౌడ్, విజయభాస్కర్ రెడ్డి, హుస్సేన్, శ్రీకాంత్ గౌడ్, హుస్సేన్, సత్యనారాయణ, రాజు, శ్రీనివాస్ రెడ్డి, గణేష్ అప్ప, రమేష్ అప్ప, చక్రపాణి, సంజీవరెడ్డి, ఉమ్మారెడ్డి, పోచయ్య, ముద్రిక చారి మహేష్, ఆంజనేయులు, చాకలి ప్రకాష్, కాంతారావు, రాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమీన్‌పూర్ ప్రత్యేక డివిజన్‌తో మొత్తం 4 డివిజన్లు ఏర్పాటు చేయాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్




**అమీన్ పూర్, డిసెంబర్ 12 (సిరి న్యూస్) :** అమీన్ పూర్ లో ఏర్పాటు చేసిన డివిజన్ లు అమీన్ పూర్ మొత్తం స్వరూపాన్ని దెబ్బయియడంతో పాటు ఇక్కడి ప్రజలను ఇబ్బంది గురించేసే విదంగ ఉన్నాయని బీజేపీ అధ్యక్షులు అనిల్ చారి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి అమీన్ పూర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ కమిషనర్ జ్యోతిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ మాట్లాడుతూ అమీన్ పూర్ మునిసిపల్ పరిధిని ముక్కలుగా చేసి కొన్ని కాలనీలను దీప్తిశ్రీ నగర్, బాచుపల్లి మరియు సుల్తాపూర్ లో కలిపారని ఈ తప్పుడు నివేదికను తక్షణమే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. అమీన్ పూర్ కు సంబంధించిన కాలనీలను, ఓటర్లను అమీన్ పూర్ లోనే ఉంచాలని, బీరంగూడను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని, కిష్టారెడ్డిపేట, సుల్తాన్ పూర్, పటేల్ గూడ, దయార, గండిగూడెం, వడకపల్లి, మొదలగు గ్రామాలు జనాభ మొత్తం 130,000 పైచిలుకు ఉంటుందని, ఇప్పుడున్న అమీన్ పూర్ మునిసిపల్ పరిధిని 4 డివిజన్లుగ ఏర్పాటు చేయాలనీ, పటాన్ చెరు నియోజకవర్గం లోని మొత్తం డివిజన్లను కలపి జోనల్ కార్యాలయం అమీన్ పూర్ లోనె ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఉప కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, పట్టణ అధ్యక్షులు అనిల్ చారి, మండల అధ్యక్షులు ఈర్ల రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆగరెడ్డి, కొత్త రమేష్, రమేష్ రెడ్డి, గోపాల్, లక్ష్మయ్య, రఘు, పటేల్, అనిల్, సుమన్, శ్రావణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పటాన్‌చెరు సర్పంచ్ పదవులు మూడు కాంగ్రెస్ వశం

**పటాన్ చెరు, డిసెంబర్ 12 (సిరి న్యూస్) :** పటాన్ చెరు మండలం లోని మూడు గ్రామ పంచాయతీ లకు జరిగిన ఎన్నికల లో మూడు చోట్లా సర్పంచ్ పదవుల ను కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. మండలం లోని బానూర్, నందిగామ, క్యాసారం గ్రామ పంచాయతీ లకు ఎన్నికలు గురువారం నాడు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులే విజయం సాధించారు నందిగామ లో విక్రమ్ గౌడ్, క్యాసారం లో, బానూర్ లో... విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ తరపున కాటా శ్రీనివాస్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ లు ఆయా అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. గురువారం రాత్రి అధికారులు గెలిచిన వారిని అధికారికంగా ప్రకటించారు.

# వరుసగా మూడవసారి హ్యాట్రిక్ సాధించిన సర్పంచ్‌కు సన్మానం



**సదాశివపేట. డిసెంబర్ 12. (సిరి న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆరూరు గ్రామ సర్పంచ్ గా మూడవసారి నాయి కోటి లావణ్య మధు గెలుపొందిన సందర్భంగా గ్రామస్తులు వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాయి కోటి లావణ్య మధు మాట్లాడుతూ.. తనను వరుసగా మూడవసారి, హ్యాట్రిక్ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కాకుండా గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరియు టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో గ్రామానికి నిధులు తీసుకువచ్చి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. హ్యాట్రిక్ విజయాన్నిచ్చిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వార్డు మెంబర్లకు కూడా శాలువా వేసి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మ్యాదరి విటల్, కాంగ్రెస్ వార్డు మెంబర్లు దానయ్య గారి భరత్ కుమార్, బొబ్బిలిగామ భాగ్యలక్ష్మి, టేకూరి అంజయ్య, మన్నే నాగేష్ , తుమ్మలపల్లి భారతమ్మ, మన్నే రమేష్ కుమార్, నాగేష్ గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# నల్లవల్లి నుండి వీరభద్ర స్వామి ఆలయం వరకు పాదయాత్ర




**గుమ్మడిదల, డిసెంబర్ 12 (సిరి న్యూస్):** నల్లవల్లి గ్రామపంచాయతీలో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించిన సందర్భంగా నల్లవల్లి నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. నల్లవల్లి గ్రామానికి చెందిన శివ నాగ చారి, సుందర బోయిన మహేష్, కొరివి పవన్ గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికలలో ఎమ్మెన్నార్ యువసేన తరపున పోటీ చేసి విజయం సాధించిన కొరివి రాణి సురేష్ గెలిచిన సందర్భంగా నల్లవల్లి గ్రామం నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం వరకు శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. వారికి మండల ఎమ్మెన్నార్ యువసేన సభ్యులు గుమ్మడిదల టోల్ ప్లాజా వద్ద సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెన్నార్ యువసేన మండల నాయకులు గ్యారాల మల్లేష్, దేవుని చెరువు నర్సింలు, తుడుము శ్రీనివాస్, వీరేష్, సరెడ్డి గారి బిక్షపతి రెడ్డి, చింతల వీరేష్ నాగరాజు, రాము, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# మిమ్మల్ని నమ్మి ఓటేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టండి

- కాంగ్రెస్‌లో పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు
- ప్రచారంలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉండండి
- గ్రామ ప్రజల సంక్షేమంతో పాటు గ్రామ అభివృద్ధికి పాటుపడాలి
- మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ నీలం మధు ముదిరాజ్

**గుమ్మడిదల, డిసెంబర్ 12 (సిరి న్యూస్)** : ప్రజలు నమ్మి ఓటేసిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం గుమ్మడిదల మండలం పరిధిలోని నల్లవల్లి గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్ఎంఆర్ యువసేన అభ్యర్థిగా ఘనవిజయం సాధించిన సందర్భంగా సర్పంచ్ కొరివి రాణి సురేష్‌తో పాటు కానుకుంట పంచాయతీలో ఎమ్మెన్నార్ యువసేన తరపున గెలుపొందిన వార్డు సభ్యులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్యకర్త నుంచి నాయకులుగా ప్రస్థానం ప్రారంభిస్తున్న ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కోసం ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన ప్రతి ఒకరికి గుర్తింపు దక్కుతుందని భరోసా ఇచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డ్ మెంబర్లు గ్రామాభివృద్ధికి పాటుపడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్తూ రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నల్లవల్లి వార్డ్ సభ్యులు నర్సింలు స్వరూప, కానుకుంట వార్డ్ సభ్యులు పోతురాజు నవీన్, ఎల్లబోయిన ప్రేమ్ దాస్, ఏళ్లబోయిన నాగరాజు, ఎర్రోల నరేష్ బాబు, కాంగ్రెస్ శ్రేణులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**గెలుపొందిన అభ్యర్థులకు ఘన సన్మానం**

నల్లవల్లి గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎంఎన్ఆర్ యువసేన తరుపున పోటీ చేసి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన కొరివి రాణి సురేష్ ల తోపాటు కానుకుంట గ్రామపంచాయతీలో వార్డు సభ్యులుగా గెలుపొందిన అభ్యర్థులను మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ఘనంగా సన్మానించారు. పార్టీ తరపున గెలుపొందడం తోపాటు ప్రతి ఒక్కరు ప్రజా సంక్షేమంలో ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారికి సూచించారు.



# సీడీసీ చైర్మన్, మండల అధ్యక్షుని సేవలు మరువలేనివి

- మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు
- యూత్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్



**సదాశివపేట డిసెంబర్ 12 (సిరి న్యూస్) :** గ్రామపంచాయతీ జరిగినటువంటి ఎన్నికల్లో సదాశివపేట మండలంలోని 18 గ్రామపంచాయతీలు కాంగ్రెస్ కైవాసం చేసుకోవడం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరియు టిజిఐఐసి నిర్మల జగ్గారెడ్డి సహకారంతో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి మరియు మండల అధ్యక్షుడు సిద్దన్నలు కలిసి సదాశివపేట మండలంలోని మెజార్టీ పరంగా పంచాయతీలు గెలవడం సంతోషకరమని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, యూత్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్ లు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సి డి సి చైర్మన్ రామ్ రెడ్డికి మరియు మండలాధ్యక్షుడు సిద్ధాన్నకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, యూత్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్  వారికి శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. చిరు మాట్లాడుతూ సిద్దన్న రామ్ రెడ్డి, సిద్దన్నలు ఎన్నికల సమయంలో ఎప్పటికప్పుడు సర్పంచ్ అభ్యర్థులకు సూచనలిస్తూ, విజయం దిశగా దూసుకెళ్లేవిధంగా వారు కార్యకలాపాలు సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో చింటూ, హోమ్, శరత్, భరత్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.



# రెండో విడత ఎన్నికల్లో అందరూ సహకరించాలి



**అందోల్ డిసెంబర్ 12 (సిరిన్యూస్) :** ఈనెల 14వ తేదీన గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నేపథ్యంలో భాగంగా శుక్రవారం ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో జోగిపేట ఎస్సై పాండుగౌడ్ పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలో కలియ తిరిగారు. శుక్రవారం సాయంత్రం తో ప్రచారం ముగిసిపోవడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు పోలీసులు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వాడిష్ట బందోబస్తు ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా అల్మాయిపేట గ్రామంలో ఎస్సై పాండు సిబ్బందితో కలిసి సర్పంచ్ అభ్యర్థులకు గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ బూత్ కు 100 మీటర్ల దూరంలో ఉండాలన్నారు. అలాగే గుంపులు గుంపులుగా ఉండకూడదు అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా గ్రామస్తులు పోలీసులకు సహకరించాలన్నారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదైతే  మాత్రం దాని తగిన చర్యలతో పాటు న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి ఉంటుందని ఈ సందర్భంగా వారు అవగాహన కల్పించారు.

# గీతంలో రక్షణ సాంకేతికతలో పురోగతిపై చర్చాగోష్ఠి

- 18-19 తేదీలలో నిర్వహణ
- ముఖ్య అతిథిగా ఐఐటీ హెచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్

GITAM

**పటాన్ చెరు, డిసెంబర్ 12, (సిరి న్యూస్)** : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో ఈనెల 18-19 తేదీలలో అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతలో పురోగతి అనే అంశంపై రెండు రోజుల జాతీయ చర్చాగోష్ఠిని నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని కార్యక్రమ నిర్వాహకురాలు (కన్వీనర్) ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతిక పరిజ్ఞానాల లో ఉద్భవిస్తున్న ధోరణులు, ఆవిష్కణలు, సహకార అవకాశాలను చర్చించడానికి నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తలను ఒకచోట చేర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రొఫెసర్ ప్రీతి వివరించారు. ఐఐటీ హైదరాబాదులోని డీఆర్ డీవో-చురిశ్రమవిద్యా సంస్థ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (డీఐఏ సీవోఈ) డైరెక్టర్ డాక్టర్ జి. రామగురు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలియజేశారు. ఈ సెమినార్ ప్రారంభోత్సవంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి. రామశాస్త్రి తదితరులు పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు. ఈ సెమినార్ ను ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ సమన్వయం చేస్తారని కన్వీనర్ తెలిపారు.





# అభివృద్ధిని చూసి ఆదరించండి

**ఝరాసంగం డిసెంబర్ 12 సిరి న్యూస్) :** గత ఐదేళ్ళ కాలంలో ప్యాలవరం గ్రామ పంచాయతీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మరోసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని జిల్లాలో ఉత్తమ పంచాయతిగా తీర్చిదిద్దుతానని ప్యాలవరం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కిందిదొడ్డి సంజీవమ్మ అన్నారు. 2019 లో మొదటి సారి ప్యాలవరం గ్రామ పంచాయతిగా ఏర్పడి ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో గ్రామ ప్రజలు అవకాశం ఇచ్చి సర్పంచ్గా ఎన్నుకున్నారని అందుకు కృతజ్ఞతగా ఐదేళ్ళు గ్రామ అభివృద్ధితో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. ప్రస్తుతం

- **ఉత్తమ పంచాయతిగా తీర్చిదిద్దుతా**
- **మొదటి ఐదేళ్లలో 40 లక్షలతో సీసీ రోడ్లు,పంచాయతి భవనం**
- **3 కోట్లతో ప్యాలవరం వాగుపై వంతెన మంజూరు**
- **మరో సారి అవకాశం ఇస్తే గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి**

ఈ పంచాయతీ సర్పంచ్ స్థానం జనరల్ మహిళకు కెటాయించారని నా కోడలు కొల్లూరి నర్మదారాజ్కుమార్ బరిలో ఉన్నారని గ్రామ ప్రజలు గత ఐదేళ్ళలో చేసిన అభివృద్ధిని చూసి ఆదరిస్తే ఉత్తమ గ్రామ పంచాయతిగా తీర్చిదిద్దుతానని ఆమె అన్నారు.

**కోటి పది లక్షల ఉపాధిహామి నిధులతో సీసీ,ఫార్మేషన్ రోడ్లు**

ఉపాధిహామి పథకంలో కోటి పదిలక్షల నిధులతో గ్రామంలోని గల్లిగల్లికి సీసీ రోడ్లు వేయించడం జరిగిందని అలాగే గ్రామస్తులు పొలాలకు వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని గ్రామస్తుల ఇబ్బందులు తొలిగించడానికి పొలాలకు ఫార్మేషన్ రోడ్లు వేయించడం జరిగిందన్నారు.మండలంలోనే ఎక్కువ ఉపాధిహామి నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన గ్రామ పంచాయతి ప్యాలవరం అన్నా రు.20 లక్షల నిధులతో కొత్త గ్రామ పంచాయతి భవనం నిర్మించడం జరిగిందన్నారు.ఎస్డీఎఫ్ నిధుల తో డ్రైనేజి కాలువలు నిర్మించడం జరిగిందన్నారు. ఇవే కాకుండా ఎంపీ,ఎమ్మెల్సీ కోటాలో 10 లక్షల నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి ఖర్చు చేయడం జరిగిందన్నారు.

**స్వంత డబ్బులతో పల్లె ప్రకృతి వనం**

గ్రామంలో పిల్లలు ఆడుకోవడానికి,వృద్ధులు కాలక్షేపం చేయడానికి స్వంత డబ్బులతో ఒక ఎకరం ప్రభుత్వ భూమిలో పల్లెప్రకృతి వనం నిర్మించడం జరిగిందన్నారు. పట్టణాలలో ఉండే పార్కులకు మించి ఈ వనంలో 50 రకాల పూల మొక్కలు, బుద్దుని విగ్రహం, పార్కో ఇంటర్నల్ రోడ్లు,లైటింగ్ ఎంట్రీలో చక్కటి ఆర్చ్ నిర్మించడం జరిగిందన్నారు.3 కోట్ల నిధులతో ప్యాలవరం వాగుపై బ్రిడ్జి మంజూరు వర్షా కాలం వచ్చిందంటే ప్యాలవరం వాగు పొంగి గ్రామ ప్రజలు పడే కష్టాలు వర్ణనాతీతం.ఎప్పుడు ఎక్కడి నుండి ఏ కష్టం ముంచుకొస్తుందో నని భయపడే వారు. ప్రజల కష్టాలను దూరం చేయాలని భావించి ప్యాలవరం వాగుపై 3 కోట్ల నిధులతో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేయించడం జరిగిందని టెండర్లు కూడా పూర్తికావడం జరిగిందన్నారు.



**మరోసారి అవకాశం ఇస్తే గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి**

చిన్న గ్రామ పంచాయతి అయిన ప్యాలవరం పెద్ద గ్రామ పంచాయతీలతో పోటిపడి మరి అభివృద్ధి చేసుకున్నామని మరో సారి అవకాశం ఇచ్చి మా కోడలు కొల్లూరి నర్మదా రాణి రాజకుమార్ ను ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే ఆమె వెంట ఉండి గ్రామ సమగ్రాభవృద్ధికి కృషి చేస్తానన్నారు.ఈ ఐదేళ్ళ కాలంలో గ్రామంలో ఉన్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానన్నారు.బొప్పన్పల్లి నుండి ప్యాలవరం మీదుగా ఈదులపల్లి వరకు మంజూరైన బీటీ రోడ్డు రద్దైన కారణంగా తిరిగి మంజూరు చేయిస్తానన్నారు.












# కాంగ్రెస్ అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపిస్తేనే గ్రామ అభివృద్ధి



- కాలకల్ ర్యాలీలో ప్రజలకు నర్సారెడ్డి పిలుపు...

**మనోహరాబాద్, డిసెంబర్ 12. సిరి న్యూస్** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పురం మౌనిక రవీంద్ర కుమార్ ముదిరాజును సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో మరింత అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కాళ్లకల్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మౌనిక తో పాటు నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొని ప్రచారం నిర్వహించారు. ర్యాలీ లో పాల్గొని ప్రతి వ్యక్తినీ వ్యక్తిగతంగా కలుస్తూ మౌనికను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో ఎన్నో సమస్యలు నెలకొన్నాయని తెలిపారు. సమస్యలపై సర్పంచ్ అభ్యర్థి మౌనిక తన దృష్టికి తెచ్చిందన్నారు. సర్పంచిగా మౌనిక గెలుపొందిన అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే ఇండ్లు లేని నిరుపేదలకు దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని ఆయన తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో సీజీఆర్ కీలక పాత్ర



- గోవర్ధన్ రెడ్డికి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**గుమ్మడిదల, డిసెంబర్ 12( సిరి న్యూస్):** గుమ్మడిదల మండలంలో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ తరఫున కీలక పాత్ర పోషించి విజయానికి కృషి చేసిన రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ఆటో యూనియన్ అధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని గ్రామపంచాయతీలలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం నిర్వహించిన గోవర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజారిటీ సాధించడంలో కీలక పాత్ర పోషించాలని ఆటో యూనియన్ నాయకులు తెలిపారు. ఆయన ప్రచార శైలి గ్రామాల స్థాయిలో పార్టీ బలాన్ని పెంచిందని యూనియన్ సభ్యులు ప్రశంసించారు. పార్టీ విజయానికి ఆయన చేసిన కృషి గుమ్మడిదల రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ ,సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, వీర, అశ్వక్, శ్రీకాంత్, నాగేష్, దయాకర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



# నానో యూరియాతో ప్రయోజనాలు

- నానోతో పర్యవరణ పరిరక్షణ
- నేలకు, పంట కు మేలు
- రైతుల్లో చైతన్యం రావాలి
- రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**చేగుంట డిసెంబర్ 12,,సిరి న్యూస్) :** నానో యూరియా తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు, శుక్రవారం చేగుంట మండల కేంద్రంలో గల ఆగ్రోస్ 2 ఫర్టిలైజర్ దుకాణంను సందర్శించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. నానో యూరియా వాడకం వల్ల దిగుబడిలో అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని అత్యంత ప్రయోజన కరిణిగా ఉన్న నానో యూరియాని రైతులు వాడాలి, నానో యూరియా అనేది నానోటెక్నాలజీ సహాయంతో తయారు చేయబడిన ద్రవ రూపంలో ఉండే ఎరువు... దీనిని వాడకం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు, నానో యూరియా మొక్కలకు సమర్థవంతంగా,నత్రజనిని అందిస్తుందని , పంట దిగుబడిని పెంచడంలో సహాయపడుతుందన్నారు సాంప్రదాయ యూరియా వాడటం వల్ల పర్యవరణ ,కాలుష్యం, భూగర్భ,జల వనరులకు,ఇబ్బంది కలగడమే కాకుండా , నేలకు కూడా చాలా నష్టం కలుగుతుందన్నారు.. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా తక్కువ మొత్తంలో వాడడం వల్ల..ఇది మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు.. అధిక దిగుబడి తో పాటు మెరుగైన పోషక విలువలతో కూడిన పంటలను పండించడానికి నానో యూరియా సహాయపడుతుందన్నారు.. నానో యూరియా ద్రవ రూపంలో ఉండటం వల్ల, రవాణా, నిల్వ చేయడం సులభతరమన్నారు. సంప్రదాయ యూరియా నత్రజని వాయువుగా మారి,వాతావరణంలోకి విడుదలై,పర్యావరణానికి హాని చేస్తుందని.రసాయన యూరియా అధిక వాడకం వల్ల పొటాష్, పాస్పరస్ లభ్యతను తగ్గిస్తుందని.. నత్రజనిని వేగంగా విడుదల చేసే సంప్రదాయ యూరియా కంటే.. నానో యూరియా బెటర్ అని తెలిపారు.. సారవంతమైన నేలను కాపాడుకోడానికి నానో ఎరువుల వాడకం మంచిదని.... నానో సాంకేతికపై రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామనారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, యూవ నాయకులు డిష్ రాజు, మైనారిటీ నాయకులు అలీ,మొహమ్మద్ ఖలీల్ హైమద్, పల్లెక్రాంతి కుమార్, మెడికల్ రాజు, షాప్ యజమాని ఆలం శ్రీకాంత్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం








- పదేళ్లలో చెయ్యని అభివృద్ధి
- రెండేళ్లలో చేసి చూపించాం
- కల్వకుంట ప్రచారంలో బోనమెత్తిన మహిళలు
- అభివృద్ధికి ఓటు వేయండి.. సమస్యలు పరిష్కరించుకోండి
- మైనంపల్లి హనుమంతరావు

**నిజాంపేట, డిసెంబరు 12 (సిరి న్యూస్) :** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, పదేళ్ల పాలనలో చేయని అభివృద్ధి గెలిచిన రెండేళ్లలో విడతల వారీగా హామీలను నెరవేరుస్తున్నామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు కల్వకుంట గ్రామంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా చివరి రోజు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని, గడిచిన రెండేళ్లలో రేషన్ కార్డు, సన్న బియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం అందించామని విడతలవారీగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. అదేవిధంగా నిజాంపేట, కల్వకుంట గ్రామాలలోని కాంగ్రెస్ అభ్యర్థులు పంజా మహేందర్, రంగా రాజాకిషన్ భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అమర్ సేనారెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మాజీ సత్యనారాయణ, నాయకులు చింతల స్వామి, కొమ్మాట బాబు, రవీందర్ రెడ్డి , నసీరుద్దీన్ తదితరులు ఉన్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.